క్లుప్తంగా

నిరుపేదలకు సేవలందించాలి



నిరుపేదలకు బియ్యం ప్యాకెట్లు అందజేస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు

విజయనగరం టౌన్: నిరుపేదలు, నిర్భాగ్యులకు ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా సేవలందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు, కేఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి.కాంతారావు అన్నారు. కొత్తపేటలోని సాకేతవీధిలో బడుగు, బలహీన వర్గాలకు ఆదివారం బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీమ్ సభ్యులు బి.కిరణ్‌కుమార్, నవీన్ దాస్, అనిల్, రామునాయుడు పాల్గొన్నారు.

కరుణాకర్ చిత్రాలకు ప్రశంసలు



సత్కారం అందుకుంటున్న రేజేటి కరుణాకర్

విజయనగరం టౌన్: జాతీయ స్థాయి చిత్ర ప్రదర్శనకు జిల్లాకు చెందిన రేజేటి కరుణాకర్ వేసిన చిత్రాలు ఎంపికయ్యాయి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్, డ్రీమ్ వర్క్ ఆర్ట్ గ్యాలరీ, కేఎల్ యూనివర్సిటీ (వడ్డేశ్వరం) సంయుక్తంగా యూనివర్సిటీలో శనివారం రాత్రి చిత్ర ప్రదర్శన నిర్వహించాయి. ఈ ప్రదర్శనలో ఉంచిన కరుణాకర్ చిత్రాలను పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా కరుణాకర్‌ను నిర్వాహకులు సత్కరించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో సభ్యులు

విజయనగరం అర్బన్: విజయనగరం సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థులు (1977–82 పదో తరగతి బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక కళాశాల ప్రాంగణంలో జరిగింది. దేశ, విదేశాల్లో స్థిరపడిన వారంతా కలసి ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సందడి చేశారు. విశ్రాంత అధ్యాపకుడు యూఎస్ఎన్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ప్రస్తుత కళాశాల ప్రిన్సిపాల్ జి.జనార్ధననాయుడు, పాఠశాల పూర్వ ఉపన్యాసకులు ఎ.గోపాలరావు, కుసుమహరనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపన్యాసకులను పూర్వ విద్యార్థుల సంఘం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో యూఎస్ఎన్ రాజు, రాజగోపాల్, కాంతలక్ష్మి, మణికేసని, శివరామకృష్ణ, తదితతులు పాల్గొన్నారు.

శాలివాహనుల సంపూర్ణ మద్దతు వైఎస్సార్‌సీపీకే...

- కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం

విజయనగరం: ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం అన్నారు. ఆదివారం స్థానిక దాసన్నపేటలో ఉన్న కుమ్మరి శాలివాహన సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయంగా పలు అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి మరోసారి గెలిపించుకుంటే తమ సామాజికవర్గానికి మరింత మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉబ్బిశెట్టి అప్పలస్వామి, దోడుగుళ్ల పాపారావు, ఎస్. కనకారావు, ఎ. లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

విజయనగరం అర్బన్: యూనియన్ బ్యాంక్‌లో విలీనమైన ఆంధ్రాబ్యాంక్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగులు ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్‌లో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా భోగరాజు బాబూజీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా బొడ్డు కోటేశ్వరరావు, స్పెషల్ ఇన్వైటీ సభ్యుడిగా అనకాపల్లి నుంచి వి.గోవిందకృష్ణ ఎన్నికయ్యారు. అనంతరం విశాఖ రీజియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ (డీజీఎస్) జి.వాసుదేవమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ విజయనగరం రీజనల్ హెడ్ నరేశ్, గౌరవ అతిథిగా ఆలిండియా ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఏబీఆర్ఈఏ) హైదరాబాద్ ప్రెసిడెంట్ వారణాసి కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విజయనగరం, అనకాపల్లి శాఖల్లో పెన్షన్ తీసుకుంటున్న ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఉద్యోగులందరూ విజయనగరం పరిధిలోని వస్తారన్నారు. ఏటేటా పెరిగిపోతున్న ఆరోగ్య బీమా ప్రీమియమ్‌లను తగ్గించేందుకు.. దశాబ్దాలుగా రివిజన్‌కు నోచుకోని పెన్షన్ అప్‌డేషన్‌కు పోరాడుతున్నామని తెలిపారు. సమావేశంలో వైజాగ్ ఏజీఎస్ టంకాల కామేశ్వరరావు, ఈసీ సభ్యులు మూలా సూర్యభాస్కరరావు, రవికుమార్, బుర్రా జగన్నాథరావు, టి.సత్యమూర్తి, కె.కోటేశ్వరరావు, పి.శ్యామ్‌కుమార్, ఎన్.జగన్మోహన్, కనకరాజు, 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం: కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: పోలియో రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. పల్స్‌పోలియో సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్‌సీఎస్ థియేటర్ వద్ద ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ.. పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యమంలా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థల పాత్ర కూడా కీలకమని చెప్పారు. ఈ విషయంలో రోటరీ క్లబ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు.ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు ఆర్కే జైన్, రవి మండ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజం..

పూసపాటిరేగ: ఆరోగ్యకర సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మహంతి కల్యాణి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలో ఐదు సంవత్సరాల్లోపు పిల్లలు 3,429 మంది ఉండగా.. 3,405 మందికి చుక్కలు వేసినట్లు చెప్పారు. సీహెచ్ అగ్రహారంలో వైస్ ఎంపీపీ ఎస్.సత్యనారాయణరాజు.. అల్లాడపాలెంలో వైస్ ఎంపీపీ అల్లాడ రమేష్ పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు రాజేష్‌వర్మ, భాగ్యరేఖ, రాజ్‌కుమార్, కె. త్రినాథ్, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్ధనరావు, సర్పంచ్ టొంపల సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండే చుక్కలు..

భోగాపురం: పల్స్ పోలియో కార్యక్రమంలో వేసే రెండు చుక్కలు చిన్నారుల జీవితాలకు ఎంతో మేలు చేస్తాయని ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి అన్నారు. మండలంలోని సవరవిల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలియో వ్యాధిని సమూలంగా నిర్మూలించాలనే సంకల్పంతోనే ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మండల వ్యాప్తంగా 6,029 చిన్నారులు ఉన్నట్లు వైద్యులు గుర్తించారని, వారికి పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు 30 బూత్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సోమ,మంగళవారాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ వచ్చి మిగిలిపోయిన చిన్నారులకు మందు వేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ ఉప్పాడ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పట్నా తాతయ్యలు, ఎంపీడీఓ చంద్రకళ, ఏఓ దాసరి బంగారయ్య, వైద్యులు తిరుపతిస్వామి, వి. లత, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియోకు స్పందన

విజయనగరం రూరల్: రాకోడు పీహెచ్‌సీ పరిధిలో ఉన్న 22 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మండలంలోని దుప్పాడలో రాకోడు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.శ్రావణి ఆధ్వర్యంలో నిర్వహించిన చుక్కల మందు పంపిణీ కార్యక్రమాన్ని జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపున్న పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. రాకోడు పీహెచ్‌సీలో 97.58 శాతం మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి శ్రావణి తెలిపారు. ఐదేళ్ల లోపు పిల్లలు 4,115 మందిని గుర్తించగా 4,002 మందికి చుక్కల మందు వేశామని తెలిపారు. దుప్పాడలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుమజ్జి రాములప్పుడు, వైస్ సర్పంచ్ బర్రి భాస్కరనాయుడు, రాకోడు వైద్యురాలు బంగారు అఖిల, సీహెచ్‌ఓ మాణిక్యం, పీహెచ్ఎన్ రాముడమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీరామ్మూర్తి, శ్రీనివాసరావు, కళావతి, ఆరోగ్య సహాయకులు చిన్నారావు, కృష్ణ, శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ సన్యాసిరావు, ఫార్మసిస్టులు ఎల్‌టీ నాయుడు, ప్రసాద్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

పోలియో నిర్మూలన అందరి బాధ్యత

విజయనగరం: పోలియో నిర్మూలన ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించి, పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్ల లోపు వయస్సు గల వారందరికీ పోలియో చుక్కలు వేయించాలని చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ ధర్మపురిలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలియో చుక్కలు వేయిద్దాం – పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని సూచించారు. కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, సభ్యులు జగదీష్, శివ, అభిరామ్, శ్రీనివాస్, శివరాం కృష్ణ, హేమంత్, నవీన్, చంటి, తదితరులు పాల్గొన్నారు.



పూసపాటిరేగ: పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ కల్యాణి, తదితరులు



విజయనగరం రూరల్: దుప్పాడలో పిల్లలకు చుక్కలు మందులు వేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్

కొండవెలగాడ, సతివాడ పీహెచ్‌సీల పరిధిలో..

నెల్లిమర్ల రూరల్: మండలంలోని కొండవెలగాడ, సతివాడ పీహెచ్‌సీల పరిధిలో పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారులు సాయిరాం, ధనుంజయరావు ఆధ్వర్యంలో ఐదేళ్ల లోపున్న చిన్నారులకు చుక్కల మందు వేశారు. సతివాడ పీహెచ్‌సీ పరిధిలో 3,076 మంది చిన్నారులకు గాను 3,004 మందికి.. కొండవెలగాడ పీహెచ్‌సీ పరిధిలో 1,804 మందికి గాను 1,749 మందికి వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ, టూరిజం బోర్డు డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరికీ..

డెంకాడ: వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది 0 నుంచి 5 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి ఎస్.భాస్కరరావు ఆదేశించారు. మండలంలోని గుణుపూరుపేట, డెంకాడ గ్రామాల్లో పల్స్‌పోలియో కేంద్రాలను ఆయన పరిశీలించారు. డెంకాడ పీహెచ్‌సీ డాక్టర్ ఎం.శివరామకృష్ణ మాట్లాడుతూ.. డెంకాడ పీహెచ్‌సీ పరిధిలో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలు 3,059 మంది ఉన్నారని, వీరిలో 2,964 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశామని తెలిపారు.



భోగాపురం: : సవరవిల్లిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి



విజయనగరం : చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సిరిసహస్ర

పోలియో చుక్కలు వేసిన చైర్‌పర్సన్ సరోజిని..

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో అన్ని కేంద్రాల్లో పోలియో చుక్కలు వేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అలాగే జరజాపుపేట ప్రాంతంలో వైస్ చైర్మన్ సముద్రపు రామారావు పాల్గొని పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్, హెల్త్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌నగర్‌లో..

విజయనగరం అర్బన్: జేఎన్‌టీయూ గురజాడ విజయనగరం (జీవీ) యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–2 వలంటీర్లు స్థానిక వైఎస్సార్‌నగరంలో పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. 350 మంది చిన్నారులకు చుక్కలు వేసినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.ధర్మారావు తెలిపారు. కార్యక్రమంలో 15 మంది వలంటీర్లు పాల్గొన్నారు.



నెల్లిమర్ల రూరల్: కొండవెలగాడలో పోలియో చుక్కలు వేస్తున్న ఆర్టీసీ రీజనల్ చైర్‌పర్సన్ బంగారమ్మ



నెల్లిమర్ల రూరల్: రామతీర్థంలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి సాయిరాం



డెంకాడ: గుణుపూరుపేటలో పల్స్‌పోలియో కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ భాస్కరరావు



నెల్లిమర్ల: పోలియో చుక్కలు వేస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ సరోజిని



విజయనగరం అర్బన్: పోలియో చుక్కలు వేస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్-2 వలంటీర్లు

అభినందనలు

విజయనగరం: ఇటీవల జాతీయ స్థాయిలో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో రాణించిన గుర్ల మండలం పున్నపురెడ్డి పేటకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ పి.సన్యాసినాయుడును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదివారం తన స్వగృహంలో అభినందించారు. గత నెలలో మహారాష్ట్రలో జరిగిన పోల్‌వాల్ట్ ఈవెంట్‌లో స్వర్ణ పథకాన్ని సాధించిన సన్యాసినాయుడు థాయిలాండ్‌లో గత నెల 20 నుంచి 25వ తేదీ వరకు జరిగిన అంతర్జాతీయ పోటీల్లో భారతదేశం తరఫున ప్రాతినిథ్యం వహించారు. ఈ మేరకు సన్యాసినాయుడు డిప్యూటీ స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, క్రీడలో బాగా రాణించి జిల్లా పేరు ప్రఖ్యాతలను చాటిచెప్పడం గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిన్నింటి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ క్రీడాకారుడు సన్యాసినాయుడును అభినందిస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి

మహిళలను గౌరవించడం సామాజిక బాధ్యత

- వాకర్స్ క్లబ్ గవర్నర్ నారాయణస్వామి

విజయనగరం: మహిళలను గౌరవించడం సామాజిక బాధ్యతని వాకర్స్ క్లబ్ గవర్నర్ జె. నారాయణస్వామి అన్నారు. విజయనగరం వనితా వాకర్స్ క్లబ్ ఫోర్ట్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళ దినోత్సవ వారోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తిరుమల మెడికవర్ ఆస్పత్రి సమావేశ మందిరంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కె. కృష్ణశాంతి, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రావణి, రేడియాలజిస్ట్ డాక్టర్ దివ్యలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాకర్స్ క్లబ్ గవర్నర్ జె. నారాయణస్వామి మాట్లాడుతూ.. సమాజంలో అత్యున్నతమైన పాత్రలను పోషిస్తున్న మహిళలను మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవించుకోడం సామాజిక బాధ్యత అన్నారు. సన్మానగ్రహీత డాక్టర్ కె. కృష్ణశాంతి మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే సమాజంలోని అన్ని రంగాలలో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని హర్షం వ్యక్తం చేశారు. మహిళలు సమాజాన్ని నడిపించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్లబ్ అధ్యక్షురాలు, డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్రాదేవి మాట్లాడుతూ.. తమ క్లబ్ ద్వారా పదేళ్లుగా క్రమం తప్పకుండా మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు సాయి సంతోషిణి, కోశాధికారి సీహెచ్ పార్వతి, ఫోర్ ఎస్ రాజు, కొత్తలి ఎర్నాయుడు, పూర్వపు గవర్నర్ కర్రోతు సత్యం, పప్పు విశ్వనాథం, పార్వతీపురం నోబుల్ వాకర్స్ క్లబ్‌కు చెందిన ఆర్ఎస్ నాయుడులతో పాటు క్లబ్ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సన్మానగ్రహీత డాక్టర్ కృష్ణశాంతి

బ్రాహ్మణ సంక్షేమానికి కృషి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



కోలగట్ల వీరభద్రస్వామిని సత్కరిస్తున్న బ్రాహ్మణ సంక్షేమ సంఘ మహిళా విభాగం ప్రతినిధులు

విజయనగరం టౌన్: బ్రాహ్మణ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. విజయనగరం జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రింగురోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు సమాఖ్య ప్రతినిధులు, వేదపండితులు వేదమంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, తాను సమాజ సేవకుడినని, నిరంతరం ప్రజల సంక్షేమానికే కృషి చేస్తున్నానని తెలిపారు. అనంతరం నిర్వాహకులు కోలగట్లను సత్కరించారు. కార్యక్రమంలో పీబీ శ్రీనివాస్, కట్టమూరి చంద్రశేఖర్, ధవళ సర్వేశ్వరరావు, డాక్టర్ ఎ.గోపాలరావు, గన్నవరపు శ్రీనివాస్, దామరాజు శంకరం, కె.సరోజిని, కేజే శర్మ, వై.ప్రభు మాస్టారు, ఎస్.శ్రీనివాస్, వీఎస్ఎన్ కుమార్, భానురాజా, భమిడిపాటి రామ్‌కుమార్ శర్మ, ఆర్.సత్యనారాయణ శర్మ, గీతాశర్మ, పాణంగిపల్లి భానుమతి, జి.మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కోలగట్లను మరోసారి గెలిపించుకోవాలి

- 22వ డివిజన్ కార్పొరేటర్ సతీష్



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ బవిరెడ్డి సతీష్

విజయనగరం: అన్ని వర్గాల ప్రజల మద్దతుతో రానున్న సార్వత్రిక ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామిని మరోసారి గెలిపించుకోవాలని 22వ డివిజన్ కార్పొరేటర్ బవిరెడ్డి సతీష్, జిల్లా బీసీ సంఘ ఉపాధ్యక్షుడు రామేశ్వరపు రామారావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి బీసీల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఎంతోమంది బీసీలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. తనలాంటి సాధారణ బీసీ వ్యక్తిని కార్పొరేటర్‌గా గెలిపించిన ఘనత కూడా కోలగట్లదేనని బవిరెడ్డి స్పష్టం చేశారు. ఆయన అండదండలతోనే అనేక మంది బీసీ, ఎస్సీ, మైనార్టీ నాయకులు అనేక పదవులు అలంకరించారని చెప్పారు. అన్ని సామాజిక వర్గాలను కలుపుకుని కోలగట్ల వీరభద్రస్వామి గొప్ప నాయకుడిగా ఎదిగారన్నారు. కోలగట్ల సహకారంతోనే డివిజన్ పరిధిలో అర్హులందరికీ పింఛన్లు అందించగలిగామని తెలిపారు. కోలగట్లపై అవాకులు, చవాకులు పేలుతున్న ప్రతిపక్ష నాయకులకు ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెబుతామన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ జాడె తులసిరావు, రవ్వా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల పోరాట స్ఫూర్తి ఆదర్శప్రాయం



స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించిన నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

- డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి
- పొట్టి శ్రీరాములు, స్వామి వివేకానంద విగ్రహాల ఆవిష్కరణ

విజయనగరం: సమ సమాజ స్థాపనకు మహనీయులు చేసిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని విజయనగరం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. ఆదివారం స్థానిక ఉడా కాలనీలో ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర స్థానకు పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని చెప్పారు. అలాగే స్వామి వివేకానంద యుక్త వయసులోనే వేదాంతం, యోగా, తత్వ శాస్త్రాలు క్షుణ్ణంగా పరిశీలించారని తెలిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ముమ్మిడిశెట్టి సత్యనారాయణ, కార్యదర్శి డిమ్స్ రాజు, కోశాధికారి త్రినాథ్, శ్రీ అమరజీవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్, కార్యదర్శి సముద్రాల నాగరాజు, కార్పొరేటర్ నారాయణప్పుడు, దేవరుశెట్టి శ్రీరామమూర్తి ప్రసంగించారు. కార్యక్రమంలో వెత్సా సత్యనారాయణమూర్తి, తవ్వా మోహనరావు, సుధాకర్, పప్పు విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి

- ద్వారపూడిలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కోలగట్ల



మహానేత వైఎస్సార్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

విజయనగరం రూరల్: మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. మండలంలోని ద్వారపూడిలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆయన ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడానికి దివంగత నేత వైఎస్ రాజశేఖరెడ్డి నిరంతరం తపించేవారన్నారు. ఆయన ఆశయాలకు తగ్గట్టుగానే ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో గ్రామస్వరాజ్యానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గ్రీవెన్స్‌సెల్ జోనల్ ఇన్‌చార్జ్ డోల మన్మధకుమార్, ఏఎంసీ చైర్‌పర్సన్ నడిపేన శశిభార్గవి, జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్, వైస్ ఎంపీపీ కె.నారాయణ, విగ్రహదాత బొద్దుల మహేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.